

# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

బ్యాడ్మింటన్‌లో భారత్ తీన్మార్..

టైటిల్ గెలిచిన సింధు, లక్ష్యసేన్!

11





# ప్రజావాక్కే ప్రామాణికం!

## ప్రభుత్వ పథకాలు, పౌర సేవలపై ప్రజల నుంచే ఫీడ్‌బ్యాక్

- మెరుగైన సేవల కోసం నేరుగా లబ్ధిదారుల నుంచి అభిప్రాయ సేకరణ
- ఐవీఆర్ఎస్ విధానం విస్తృతంగా వినియోగం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం
- ఏ అంశంపైనైనా ప్రజలు చెప్పిందే ఫైనల్
- నాణ్యమైన సేవల కోసం అభిప్రాయాలు నిజాయితీగా చెప్పాలని ప్రజలకు విన్నపం

2

### రేపు క్యాబినెట్ మీటింగ్

అమరావతి: రాష్ట్ర మంత్రివర్గ సమావేశాన్ని ఈ నెల 3న నిర్వహించనున్నారు. తొలుత ఈ నెల 4న క్యాబినెట్ సమావేశం ఉంటుందని ప్రకటించారు. అయితే క్యాబినెట్ భేటీని ఒకరోజు ముందుకు జరిపారు. ఈ మేరకు క్యాబినెట్ భేటీకి ప్రతిపాదనలు పంపాలని శాఖాధిపతులకు సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.

# నిశ్శబ్దాన్ని ఛేదిద్దాం!



## 2030 నాటికి ఎయిడ్స్‌ని అంతం చేద్దాం - సీఎం చంద్రబాబు పిలుపు

అమరావతి (చైతన్యరథం): ఎయిడ్స్ నివారణ దినోత్సవంలో భాగంగా 'బ్రేకింగ్ ది సైలెన్స్' నినాదంతో 2030 నాటికి ఎయిడ్స్ అంతం లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా ఆదివారం సోషల్ మీడియాలో సీఎం చంద్రబాబు స్పందించారు. నాడు నిశ్శబ్దాన్ని ఛేదిద్దాం అని మొదలుపెట్టిన ప్రస్థానాన్ని ఎయిడ్స్ మహమ్మారిని అంతం చేద్దాం అనే సంకల్పం దిశగా తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో దాదాపు 3.25 లక్షల మంది హెచ్ఐవీతో బాధపడుతున్నారన్నారు. యువతలో అత్యధికంగా కొత్త కేసులు నమోదవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల్లో చైతన్యం, అందుబాటులో చికిత్స, 50 కి.మీ పరిధిలోని ఏఆర్టీ కేంద్రాలతో అనుసంధానం... ఎయిడ్స్ నియంత్రణలో కీలక అంశాలు. కళంకం లేని ప్రపంచం దిశగా మన సంకల్పాన్ని పున:చ్ఛరణ చేసుకుందాం. అందరికీ ఆరోగ్యం, గౌరవానికి భరోసా ఇద్దామని పిలుపునిచ్చారు.

# నేటి నుంచి మరో 2 కొత్త విమాన సర్వీసులు



- ముంబయి నుంచి రాజమండ్రి, తిరుపతికి విమానాలు నడిపేందుకు ముందుకు వచ్చిన ఇండిగో
- గోదావరి జిల్లాల ప్రజలు, వెంకన్న భక్తులకు ప్రయోజనం
- రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న విమాన ప్రయాణికుల రద్దీ
- మరిన్ని సర్వీసులు తీసుకు వచ్చేందుకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడి కృషి

2

# బియ్యం మాఫియాను అణిచేస్తాం



- గత పాలకులు కాకినాడ పోర్టును బియ్యం స్మగ్లింగ్ డెన్‌గా మార్చారు
- దందాకు రాష్ట్రవ్యాప్తంగా భారీ నెట్‌వర్క్
- దీనికోసమే రేషన్ డోర్ డెలివరీ వ్యాన్లు తెచ్చారు
- బెదిరించి కాకినాడ సీ పోర్టులో వాటా దక్కించుకున్నారు
- మీడియాతో మంత్రి నాదెండ్ల మనోహర్

3

# ఆపదలో అన్న గుర్తుకు రాలేదా శీనూ!

- శక్తివంచన లేకుండా ప్రయత్నించా.. బతికించుకోలేకపోయా
- బాధగా ఉంది.. ఐ మిస్‌యూ..
- ఇక నీ అన్నగా కుటుంబ బాధ్యత మోస్తా
- వీరాభిమాని ఆత్మహత్యపై మంత్రి లోకేష్ తీవ్ర ఆవేదన
- తొందరపాటు నిర్ణయాలు వద్దని కార్యకర్తలకు హితవు
- బతికే ఉందాం.. మరికొందరిని బతికించుకుందామని ఉద్బోధ



అమరావతి (చైతన్యరథం): అన్నా.. అన్నా... అని పిలిచేవాడివి. ఎవరికి ఏ కష్టం వచ్చినా సహాయం చేయాలని మెసేజ్ పెట్టేవాడివి. నా పుట్టినరోజు, పెళ్లి రోజులను ఓ పండుగలా జరిపేవాడివి. నీకు ఆపద వస్తే ఈ అన్నకి ఒక్క మెసేజ్ చేయాలనిపించలేదా? దిద్దలేని చాలా పెద్ద తప్పు చేశావు తమ్ముడూ.. ఐ మిస్ యూ!



తెలుగుదేశం పార్టీ కార్యకర్త శ్రీను ఆత్మహత్యపై రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆవేదనకు గురయ్యారు. భావోద్వేగంతో ఎక్స్‌లో తన మనోవేదన వ్యక్తం చేశారు.

ఆత్మాభిమానం ఉండొచ్చు. కానీ ఆత్మహత్య చేసుకునేంతగా కాదు. నువ్వు బలవన్మరణానికి యత్నించిన విచారకర సంఘటన సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న వెంటనే, నిన్ను బతికించుకునేందుకు చేయని ప్రయత్నం లేదు. సారీ శీనూ..నీకున్న కష్టమేంటో నాకు ఎప్పుడూ చెప్పలేదు. నీకు కలిగిన నష్టమేంటో ఏ రోజూ నాకు తెలియనివ్వలేదు. నువ్వు లేవు.. కానీ నీ కుటుంబానికి నేనున్నాను.. మీ అన్నగా ఆ కుటుంబానికి అండగా ఉంటూ నీ బాధ్యతల్ని నేను నెరవేరుస్తాను.

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నా అభిమానులు, సోషల్ మీడియా యాక్టివిస్టులకు ఇదే నా విన్నపం. అప్పులో, అనారోగ్యమో, ఆత్మాభిమానమో, కుటుంబ సమస్యలో ఏమైనా కానివ్వండి.. కుటుంబం, స్నేహితులు, బంధువులు, పార్టీలో హితులు.. ఎవరో ఒకరితో షేర్ చేసుకోండి. ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుంది. బతికే ఉందాం.. మరికొందరిని బతికించుకుందాం.. దయచేసి ఇటువంటి తొందరపాటు నిర్ణయాలు ఎవరూ తీసుకోవద్దు.

అద్దంకి నియోజకవర్గానికి చెందిన టీడీపీ కార్యకర్త శ్రీను వ్యక్తిగత కారణాలతో శనివారం ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. మంత్రి నారా లోకేష్‌కు శ్రీను వీరాభిమాని. అతను ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలియగానే మెరుగైన చికిత్స అందించాలని లోకేష్ ఆదేశించటంతో శ్రీనును తాడేపల్లిలోని మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శ్రీను మృతిచెందాడు. దీంతో లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

### క్షణికావేశానికి లోను కావొద్దు

- ఏ కష్టమొచ్చినా పార్టీ దృష్టికి తీసుకురండి
- శాయశక్తులా ఆదుకుంటాం
- కార్యకర్తలకు మంత్రి గొట్టిపాటి ఉద్బోధ
- శ్రీను ఆత్మహత్య పార్టీకి తీరని లోటని సంతాపం
- అతడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ

2

# దుర్గమ్మ సన్నిధిలో వందేళ్లకు సరిపడా వసతులు కల్పిస్తాం




- కేంద్ర పథకం ప్రసాద్ ద్వారా నిధులు
- మాస్టర్ ప్లాన్ పనులపై సమీక్ష

6

# ప్రజావాక్కే ప్రామాణికం!

## - ప్రభుత్వ పథకాలు, పౌర సేవలపై ప్రజల నుంచే ఫీడ్‌బ్యాక్

- మెరుగైన సేవల కోసం నేరుగా లబ్ధిదారుల నుంచి అభిప్రాయ సేకరణ
- ఐవీఆర్ఎస్ విధానం విస్తృతంగా వినియోగం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం
- ఏ అంశంపైనైనా ప్రజలు చెప్పిందే ఫైనల్ అంటున్న సీఎం
- నాణ్యమైన సేవల కోసం అభిప్రాయాలు నిజాయితీగా చెప్పాలని ప్రజలకు విన్నపం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు, చేపట్టే కార్యక్రమాలు, తీసుకునే నిర్ణయాలపై ప్రజాభిప్రాయ సేకరణ జరిపి, దాని ప్రకారం ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రజల అభిప్రాయాల మేరకు నడుచుకోవాలనుకుంటోంది. ఇందులో భాగంగా ఇకపై ప్రభుత్వం అమలు చేసే పథకాలపై ఐవీఆర్ఎస్ (ఇంటర్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్) ఫోన్లు చేయడం ద్వారా ఆయా కార్యక్రమాల అమలు తీరుపై ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోనుంది. లబ్ధిదారులకే నేరుగా కంప్యూటర్ బేస్డ్ ఫోన్ కాల్స్ చేయటం ద్వారా.. ఆ పథకం వల్ల పొందుతున్న ప్రయోజనం, దాని అమలు, సేవల్లో నాణ్యత వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకోనుంది. ఆయా పథకాల అమలు తీరుపై లబ్ధిదారుల అభిప్రాయం తెలపాలని కోరుతూ ఐవీఆర్ఎస్ కాల్స్ వెళతాయి. వాటిపై ప్రజలు ఇచ్చే రేటింగ్ ఆధారంగా మార్పులు, చేర్పులు చేసుకుని ప్రభుత్వం పని చేయనుంది. ఇంటింటికీ పింఛన్లు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాల లబ్ధిదారుల నుంచి ఈ ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. పింఛను సక్రమంగా ఇంటి వద్దనే అందుతుందా లేదా.....దీపం పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా వంటి ప్రశ్నల ద్వారా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు.

**పౌర సేవలపైనా..**

పథకాలతో పాటు ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీల అమలుపైనా ప్రజాభిప్రాయం తెలుసుకోనున్నారు. ఉచిత ఇసుక విధానం అమలు, మద్యం కొత్త పాలసీ, అమ్మకాలపైనా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. పథకాలు, కార్యక్రమాలతో పాటు రానున్న రోజుల్లో రెవెన్యూ, మునిసిపల్, విద్యుత్ వంటి పలు కీలక శాఖల్లో ప్రజలు పొందుతున్న పౌరసేవలపై కూడా ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి సమాచారం సేకరించనున్నారు. ప్రజల నుంచి నేరుగా వచ్చే ఈ సమాచారంలో వారు ఎక్కడైనా అసంతృప్తి వ్యక్తం చేస్తే..వాటికి గల కారణాలు విశ్లేషించి సేవలను మరింత మెరుగుపరచనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల్లో కూడా బాధ్యత పెంచి ప్రజలకు మంచి సేవలు అందేలా చూడాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజలు చెప్పిందే ఫైనల్ అనే ప్రాతిపదికన ప్రభుత్వం పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. ఇలా ప్రభుత్వం నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు ప్రజలు ఓపిగ్గా తమ అభిప్రాయాలు చెప్పాలని ముఖ్యమంత్రి కోరుతున్నారు. ఈ ఫోన్ కాల్స్‌కు ప్రజలు వెచ్చించే ఒకటి రెండు నిముషాల సమయంతో ప్రభుత్వ నుంచి మరింత మెరుగైన సేవలు పొందే అవకాశం ఉంటుందనేది సీఎం చంద్రబాబు ఆలోచన. దీనికి ప్రజలు తమ వంతుగా సహకరించాలని...మంచి పాలనకు, ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెంచే క్రతువులో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరుతున్నారు. ఐవీఆర్ఎస్ విధానం ద్వారా వచ్చే కచ్చితమైన అభిప్రాయాల ద్వారా గతంలో మంచి ఫలితాలు సాధించిన సందర్భాలు ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల ఖరారు విషయంలో చంద్రబాబు ఇదే విధానాన్ని పాటించారు. అలాగే విజయవాడ వరదల సమయంలో ప్రజలకు ప్రభుత్వం నుంచి అందే సాయంపైనా ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా సమాచారం తీసుకున్నారు. ఇప్పుడు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో దీన్ని విరివిగా వాడేందుకు ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు.

## నేటి నుంచి మరో 2 కొత్త విమాన సర్వీసులు

- ముంబయి నుంచి రాజమండ్రి, తిరుపతికి విమానాలు నడిపేందుకు ముందుకు వచ్చిన ఇండిగో
- రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న విమాన ప్రయాణికుల రద్దీ
- మరిన్ని సర్వీసులు తీసుకు వచ్చేందుకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడి కృషి




న్యూఢిల్లీ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో గత 6 నెలల్లోనే గణనీయంగా పెరిగిన విమాన ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా మరికొన్ని కొత్త సర్వీసులు రాబోతున్నాయి. ఇప్పటికే విశాఖ, విజయవాడ నుంచి దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబయికి కొత్త సర్వీసులు ప్రారంభం కాగా.. తాజాగా రాష్ట్రానికి మరో 2 కొత్త సర్వీసులు మంజూరయ్యాయి. రాజమండ్రి - ముంబయి - రాజమండ్రి(6ఈ 582/3), తిరుపతి - ముంబయి - తిరుపతి(6ఈ 532/3) మధ్య డిసెంబర్ 2 నుంచి కొత్తగా విమాన సర్వీసులు నడిపేందుకు ఇండిగో సంస్థ ముందుకు వచ్చిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇందులో భాగంగా ఒక సర్వీసు ప్రతిరోజు సాయంత్రం 4.50 గంటలకు ముంబయిలో బయలుదేరి, 6.45 గంటలకు రాజమండ్రి చేరుకోనుంది. తిరుగు ప్రయాణంలో రాత్రి 7.15 గంటలకు ప్రారంభమై, 9.05 గంటలకు ముంబయికి చేరుకుంటుంది. మరో విమానం ఉదయం 5.30 గంటలకు ముంబయిలో బయలుదేరి 7.15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరిగి 7.45 గంటలకు బయలుదేరి 9.25 గంటలకు ముంబయి చేరుకుంటుంది. ఇప్పటి వరకు ఈ 2 నగరాల నుంచి ముంబయి వెళ్లాలంటే హైదరాబాద్ మీదుగానే వెళ్లాల్సి వచ్చేది. తాజా సర్వీసులతో ప్రయాణ సమయంతో పాటు డబ్బు కూడా ఆదా అవుతుంది.

**గోదావరి జిల్లాలు, భక్తులకు ప్రయోజనం..**

దీనిపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ సీఎం నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజా రవాణాలో విమానయాన రంగం ప్రాధాన్యత రోజురోజుకూ పెరగుతుండడం ఆనందకరమని తెలిపారు. రాజమండ్రి నుంచి ముంబయి మీదుగా విదేశాలకు వెళ్లే ఉమ్మడి గోదావరి జిల్లాల ప్రజలు, తిరుమల బాలాజీ ఆలయానికి వచ్చే భక్తులకు ఈ కొత్త సర్వీసులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. కూటమి ప్రభుత్వంలో విమాన ప్రయాణికులు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో మరిన్ని సర్వీసులు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాలను మరింతగా అనుసంధానం చేసేందుకు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.

## క్షణికావేశానికి లోను కావొద్దు

- ఏ కష్టమొచ్చినా పార్టీ దృష్టికి తీసుకురండి
- శాయశక్తులా ఆదుకుంటాం
- కార్యకర్తలకు మంత్రి గొట్టిపాటి ఉద్బోధ
- శ్రీను ఆత్మహత్య పార్టీకి తీరని లోటని సంతాపం
- అతడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ





అమరావతి (చైతన్యరథం): టీడీపీ కార్యకర్తలు క్షణికావేశానికి లోనై ఆత్మహత్యలకు పాల్పడవద్దని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హితవు పలికారు.

అద్దంకి నియోజకవర్గం బల్లికురవ మండలం, గొర్రెపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త, సోషల్ మీడియా యాక్టివిస్ట్ శ్రీను ఆత్మహత్య తన మనసును తీవ్రంగా కలిచివేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులకు, వ్యక్తిగతంగా తనకు అత్యంత విషాదకరమన్నారు. మంత్రి నారా లోకేష్‌కి వీరాభిమాని అయిన శ్రీను తనకు కూడా వ్యక్తిగతంగా ఎంతో సన్నిహితుడని తెలిపారు. రవన్నా అంటూ ఎంతో ఆత్మీయతను చాటుకునే శ్రీను ఇప్పుడు మన మధ్య లేడు అన్న వార్తను జీర్ణించుకోలేకపోతున్నానన్నారు. శనివారం రాత్రి శ్రీను ఆత్మహత్యాయత్నం చేశాడనే విషయం తెలియగానే అతడిని కాపాడుకోవడానికి ఎంతగానో ప్రయత్నించాం. వెంటనే మణిపాల్ ఆసుపత్రికి తరలించాం. కానీ దురదృష్టవశాత్తు మనల్ని కన్నీటిలో ముంచెత్తుతూ శ్రీను పరలోకాలకు వెళ్లిపోవడం మిక్కిలి బాధాకరం. శ్రీను బలవన్మరణం అద్దంకి తెలుగుదేశం పార్టీకి, వ్యక్తిగతంగా నాకు తీరని లోటు. దయచేసి కార్యకర్తలెవరూ క్షణికావేశానికి లోనై ఇలా ఆత్మహత్యలకు పాల్పడవద్దు. మీకు ఏ కష్టం వచ్చినా నాకు చెప్పండి. పార్టీ పరంగా, వ్యక్తిగతంగా నేను మీకు అండగా ఉంటాను. ఈ రోజు శ్రీను మన మధ్య భౌతికంగా లేకున్నా.. నిబద్ధత కలిగిన టీడీపీ కార్యకర్తగా మనందరి గుండెల్లో చిరంజీవిగా ఉంటాడు. శ్రీను కుటుంబాన్ని పార్టీ తరపున, వ్యక్తిగతంగా అన్ని విధాలా ఆదుకుంటానని మాట ఇస్తున్నాను. ఈ విషాద సమయంలో శ్రీను ఆత్మకు శాంతి కలగాలని, అతడి కుటుంబసభ్యులకు మనో ధైర్యాన్ని ఇవ్వాలని, ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ..కన్నీటి నివాళులు అర్పిస్తున్నానని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.







## ఘనంగా గంటా పుట్టిన రోజు వేడుకలు

విశాఖపట్నం (చైతన్యరథం): మాజీ మంత్రి, శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా విశాఖపట్నంలోనీ వారి స్వగృహంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వేడుకలలో భాగంగా వాల్తేర్ క్లబ్‌లో గౌరవ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని కోరుకున్నానని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్వయంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చినందుకు ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మునిపల్ శాఖామంత్రి పి నారాయణ కూడా గంటాను స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖులు, అనుచరులు, అభిమానుల రాకతో వేడుక ప్రాంతం కోలాహలంగా మారింది.

## ఎమెల్యే ఎంజీఆర్ ఔదార్యం

### ◆టీచర్లు, తల్లిదండ్రులకు ఎమ్మెల్యే రూ. 50 వేలు సాయం

పాతపట్నం (చైతన్యరథం): రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పిలుపు మేరకు 7వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న తల్లితండ్రులు - ఉపాధ్యాయులు సమావేశానికి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాతపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ?50,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. పాతపట్నం నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు మామిడి గోవిందరావు రాజకీయాలకు అతీతంగా జరిపే ఈ సమావేశాలను పండగ వాతావరణంలో జరపనుండడం రాష్ట్ర విద్యావ్యవస్థలోనే నూతన సువర్ణాధ్యాయమని ఎమ్మెల్యే



కొనియాడారు కార్యక్రమంలో హెచ్.ఎం సనపల వైకుంఠ రావు,ఎస్ఐ బి. లావణ్య, జవ్వాది ఈశ్వరరావు,జవ్వాది సవరయ్య, కణితి లక్ష్మినారాయణ,మన్మధ స్వామి,సన్యాసి స్వామి తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత

శృంగవరపుకోట (చైతన్యరథం): మండలం పోతనాపల్లి గ్రామంలో శ్రీ గురుదేవా చారిట్రబుల్ ట్రస్ట్ వారి సహకారంతో శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి. వికలాంగుడికి మూడు చక్రాల బ్యాటరీ సైకిల్ బండి అందించారు అనంతరం శ్రీ గురుదేవా చారిట్రబుల్ ట్రస్ట్ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జీ.ఎస్.నాయుడు,తెలుగుదేశం పార్టీ నాయకులు కూనిరెడ్డి రాము గోగాడ అప్పలసత్యం,బూత్ ఇంచార్జ్ నాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ కాపుగంటి వాసు, ఐటీడీపీ చక్కా కిరణ్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఓటర్లుగా ఇప్పటి వరకూ నమోదుకాని వారు ఈ నెల్ 9 వ తారీఖు వరకూ దరఖాస్తు చేసుకోవచ్చని గడువు పెంపు అవకాశాన్ని పట్టభద్రులు వినియోగించుకోవాలని మాజీమంత్రి కోరారు.

## రాష్ట్ర వినాశకుడు జగన్‌కు సన్మానం చేయాల్సిందే

### ◆మంత్రి గుమ్మడి సంధ్యారాణి

పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా సాలూరు పట్టణ టీడీపీ కార్యాలయములో నీటి సంఘ ఎన్నికలకు సంబంధించి కార్యకర్తలతో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా అన్న ఒక వేధవ 1500 కోట్లు కొట్టేశాడని స్వయంగా జగన్మోహన్ రెడ్డి చెల్లి షర్మిల వ్యాఖ్యానించిందన్నారు. ఆ డబ్బును కొట్టలేదని తను నమ్ముకున్న బైబిల్ మీద ఒట్టేసి చెప్పమనండి అని కూడా అన్నా జగన్ స్పందించక పోవడం సిగ్గు చేటన్నారు. అమెరికా సంస్థలు జగన్ లంచం తీసుకున్నాడని చెప్తుంటే ఆయన మాత్రం తనకు సన్మానాలు చేయండి అంటున్నాడని ఎద్దేవా చేశారు. ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసినందుకు ఇతనికి సన్మానం చెయ్యాలా అని నిలదీశారు. తల్లిని మెడ పట్టుకొని బైటకు తోసినందుకా తోడబుట్టిన చెల్లెలు నడిరోడ్డు మీద ఉంచినందుకా సన్మానాలు చేయాలా అని ప్రశ్నించారు. జగన్ జల్సా పథకాల కింద 5850 కోట్ల రూపాయలు మింగినందుకు సన్మానం చేయాలా అని ప్రశ్నించారు. గత ఐదు సంవత్సరాలలో నీటి సంఘాల ఎన్నికలు జరుపుకుండా గత ప్రభుత్వం కాలయాపన చేసిందని విమర్శించారు.



## దైవ కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత

### ◆ శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం (చైతన్యరథం): దైవ కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. ఈ మేరకు గుజరాతిపేట వాస్తవ్యులు రావుల గాంధీ గృహంలో వారి ఇలవేల్పు నాగమనమ్మ ఇంటి సంబరం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. కార్యక్రమంలో గాంధీ కుటుంబ సభ్యులు, స్థానిక తెదేపా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





అమలాపురం నియోజకవర్గం, రూరల్ మండలం, ఈదరపల్లి గ్రామ వాస్తవ్యులు గల్లా రాము ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అధికారి బాబ్జీ జయవెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పాడలో అల్లకలోలం..

◆ వణికిస్తోన్న ఫెంగల్ తుఫాన్

కాకినాడ (చైతన్యరథం): నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాను పుదుచ్చేరిలోని మహాబలిపురం- కరైకల్ మధ్య శనివారం రాత్రి తీరం దాటింది. ఈ తుఫాను క్రమంగా బలహీనపడి తీవ్ర వాయుగుండంగా మారినట్టు ఐఎండీ పేర్కొంది. తుఫాను ప్రభావంతో ఆదివారం దక్షిణకోస్తా, రాయలసీమలో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఫెంగల్ తుఫానుతో శనివారం ఈదురు గాలులు వీచాయి. సముద్ర తీర ప్రాంతమంతా అల్లకల్లోలంగా మారింది. ఉప్పాడ, కాట్రేనికోన, ఉప్పలగుప్తం తదితర ప్రాంతాల్లో భారీ అలలు దూసుకొవచ్చాయి. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మూడో తేదీ వరకు ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉంటాయని సూచించారు.



# 6 నుంచి షష్ఠి ఉత్సవాలు

◆ జోరుగా ఏర్పాట్లు

అత్తిలి (చైతన్యరథం): అత్తిలిలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి ఉత్సవాలకు వేళయింది. ఈ నెల 6న రాత్రి 8.28 గంటలకు స్వామివారి కల్యాణంతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. పదిహేను రోజులపాటు ఉత్సవాలు కొనసాగనున్నాయి. 6 నుంచి 20వ తేదీ వరకు ఆలయ ప్రాంగణంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామివారి దర్శనానికొచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు చర్యలు తీసుకుంటున్నారు. తదనుగుణంగా క్యూలైన్లు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ ప్రాంగణమంతా చలువ పందిళ్లు వేశారు.

# రామరాజు నా ఆత్మబంధువు

◆ మంత్రి నిమ్మల రామానాయుడు

పాలకొల్లు (చైతన్యరథం):నా ఆత్మ బంధువు, నా ఆత్మీయులు, రాజకీయంగా, కుటుంబ పరంగా అనుక్షణం నా శ్రేయస్సు, అభివృద్ధిని కోరుకుంటూ నాకు ఎంతో అండదండలు అందిస్తూ అత్యంత శ్రేయోభిలాషిగా ఉన్న రామరాజు అకాల మరణంను తాను జీర్ణించుకోలేనిదని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. వ్యక్తిగతంగా ఆయన లేని లోటు తనకు ఎప్పటికీ తీరనిదన్నారు. తన అభివృద్ధిని కోరుకునే అత్యంత శ్రేయోభిలాషి రామరాజు లేరంటే నమ్మలేకపోతున్నానన్నారు. ఈ మధ్యకాలంలో పాలకొల్లు ఛాంబర్స్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గా, కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ క్లబ్ గౌరవ అధ్యక్షునిగా పదవులు చేపట్టిన రామరాజు తాను మంత్రిగా కలిసి పనిచేస్తూ వారు చేపట్టిన పదవులకు ఎంతో వన్నె తేవాలనుకున్నానన్నారు. భవిష్యత్తులో వారి ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తూ ఆయన స్వచ్ఛమైన ఆత్మకు శాంతి కలిగే విధంగా నడుచుకుంటానన్నారు.






## ముంబయి విమాన సర్వీసు ప్రారంభం

రాజమహేంద్రవరం (చైతన్యరథం): నుంచి నేరుగా ముంబైకి వెళ్లే విమాన సర్వీసును ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చియ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్ విమానాశ్రయ అధికారులు పాల్గొన్నారు.

# సత్వరం సమస్యల పరిష్కారం

◆ ఎమ్మెల్యే చింతమనేని స్పష్టీకరణ

దెందులూరు(చైతన్యరథం): క్యాంపు కార్యాలయంలో ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు తెలియపరచగా సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



# సమస్యలకు సాంకేతిక పరిష్కారం

◆ ఎమ్మెల్యే యనమల దివ్య స్పష్టీకరణ

తుని(చైతన్యరథం): నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల సమస్యల పరిష్కారానికి తుని ఎమ్మెల్యే యనమల దివ్య కొత్త మార్గం కనుగొన్నారు. ప్రజా పాలనను మెరుగుపరచడం కోసం సాంకేతికతను వినియోగించాలని నిర్ణయించారు. దీనితో ప్రజా సమస్యలు తక్షణం పరిష్కారమవుతాయన్నారు. తుని నియోజకవర్గంలో ప్రజా సమస్యలు నేరుగా ఎమ్మెల్యే తెలుసుకోవడం కోసం 'మై ఎమ్మెల్యే యాప్‌ను మీ ముందుకు తీసుకువచ్చామన్నారు. ఈ యాప్ ద్వారా మీ గ్రామాలలో వార్డులలో ఉన్న సమస్యలను నేరుగా ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చే వెసులుబాటును కల్పించారు.ఈ యాప్‌ను నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరూ వినియోగించుకొని సమస్యలను నేరుగా పంపొచ్చని తెలిపారు.



